

keratam.in www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
సోమవారం 10, ఏప్రిల్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## రాత్రంతా చెప్పినా తెలంగాణ గోడు

# తీరదు..

## మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- బీఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకోవడానికి కేసీఆర్ బయలుదేరాడు: జూపల్లి
- కొత్తగూడెం శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్

(ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 09-కెరటం న్యూస్) :

**ఉమ్మడి ఖమ్మం జిల్లా** మాజీ పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కొత్తగూడెంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో పొంగులేటి అభిమానులు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా జూపల్లి కృష్ణారావు హాజరయ్యారు. ఆత్మీయ సమ్మేళనం వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై విమర్శల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా పొంగులేటి, జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాత్రంతా చెప్పినా తెలంగాణ ప్రజల గోడు తీరదని సీఎం కేసిఆర్ నీ ఎద్దేవా చేశారు. ఎందరో అమరుల ప్రాణ త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణను తాకట్టు పెట్టే పరిస్థితి తీసుకొచ్చావు అన్నారు. తెలంగాణ వస్తే కావాలి కుక్కలా ఉంటానని దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని అప్పుల తెలంగాణని చేసారని విమర్శించారు. జూపల్లి ప్రత్యేకంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నది సరిపోదని భారత రాష్ట్ర సమితి పేరుతో దేశాన్ని దోచుకోవడానికి బయలుదేరారని అన్నారు. పొంగులేటి వెంట రావడానికి

మిగతా 2లో..



- కేంద్రం వివక్ష
- పన్నుల రూపంలో దండుకుంటున్న కేంద్రం..
- హైదరాబాద్‌తో పోటీపడుతున్న ఖమ్మం
- ఖమ్మం త్రీ టౌన్ ఆత్మీయ సమావేశంలో నామ నాగేశ్వరరావు

## కార్యకర్తలే బీఆర్ఎస్ బలగం.. బలం

5వ పేజీలో..



## హ్యాట్రిక్ కొట్టడమే

# లక్ష్యం..

### మళ్ళీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తేవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది

- బీఆర్ఎస్ శ్రేణుల్లో సరికొత్త జోష్
- మనం చేసిన పథకాలు విరివిగా చర్చ జరిగేలా చూడాలి..
- నగరాభివృద్ధిని వీడియోస్ రూపంలో డివిజన్లలో ప్రదర్శించాలి
- నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్
- కార్యకర్తలకు వడ్డించి, వారితో కలిసి సహపంక్తి భోజనం

(ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 09-కెరటం న్యూస్) :

వచ్చే ఎన్నికల్లో పార్టీ కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి బీఆర్ఎస్ పార్టీని మళ్ళీ గెలిపించి హ్యాట్రిక్ సాధించాలని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు అన్నారు. నియోజకవర్గాలలో ఆత్మీయ సమ్మేళనాలు చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఖమ్మం త్రీ టౌన్ గుర్రం ఫంక్షన్ హాల్ నందు త్రీ టౌన్ పరిధిలోని డివిజన్ల నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీ య సమ్మేళనంలో మంత్రి పువ్వా డ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు. మిగతా 2లో..



# రాత్రంతా చెప్పినా తెలంగాణ గోడు తీరదు..



(మొదటిపేజీ తరువాయి..)

సిద్ధపడ్డ సర్పంచులను ప్రజా ప్రతినిధులను నిధులు ఇవ్వమంటూ బెదిరింపులకు పాల్పడడం హేయమైన చర్యని అన్నారు. కేసిఆర్ పాలనలో ప్రజాస్వామ్యం అణచి వేయబడుతుందని అందుకే పొంగులేటి తో చేతులు కలిపానని అన్నారు. తెలంగాణను దోచుకుంటున్న దుర్మార్గుడు కేసీఆర్ అని కొత్తగూడెం వేదికగా ఆయన పతనం మొదలైందని అన్నారు. తెలంగాణ సాధన కోసం పదవులకు రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రగతి భవన్ తలుపులు ఎందుకు తెరచుకోవని ప్రశ్నించారు. 12వేల గ్రామపంచాయతీలను మోసం చేసిన ఘనత కేసిఆర్ దేనని అన్నారు. 17 లక్షల మందికి దళిత బంధు ఇస్తానని చెప్పిన నువ్వు ఇంతవరకు ఎంతమందికి దళిత బంధు ఇచ్చావని సూటి ప్రశ్న సంధించరు. ఈ ఆత్మీయ సమ్మేళనం వేదికగా రాష్ట్ర మొత్తం ఖమ్మం వైపు చూస్తుందని రానున్న ఎన్నికల్లో పొంగులేటి శ్రీనివాసరెడ్డి సారథ్యంలో ఖమ్మం జిల్లా పదికి పది స్థానాలు సాధించి కేసీఆర్ కి గుణపాఠం చెప్పాలని జిల్లా ప్రజలకు జూపల్లి పిలుపునిచ్చారు.

అనంతరం పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేకంగా మాట్లాడుతూ.. కొత్తగూడెం వేదికగా అసలు ఉద్యమం ఇప్పుడే మొదలైందని,పోరాడి సాధించుకున్న తెలంగాణను అప్పుల తెలంగాణ గా మార్చిన కేసీఆర్ కు త్వరలోనే రాష్ట్ర ప్రజలు సరైన గుణపాఠం చెప్పబోతున్నారని అన్నారు. కేసీఆర్ కుటుంబం కోసం తెలంగాణను తాకట్టు పట్టారని రెండుసార్లు ముఖ్యమంత్రిగా గెలిచిన కేసీఆర్ కు వ్యతిరేకత మొదలైందని అర్థమై భారత రాష్ట్ర సమితిని స్థాపించి దేశ ప్రజలను మోసం చేయడానికి బయలుదేరాడని అన్నారు. ప్రజల కోసం కాకుండా కుటుంబం కోసం తెలంగాణను తాకట్టు పెట్టావు కదా కేసీఆర్ అందుకే నిన్ను మూడోసారి ముఖ్యమంత్రి చేయాలా అని ప్రశ్నించారు. 8 సంవత్సరాల పాలనలో నువ్వు ముఖ్యమంత్రిగా ఉండి సాధించింది ఏంటి అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అమరులకు 10 లక్షల రూపాయలు ఇంటికో ఉద్యోగం అన్నావు ఎంతమందికి ఇచ్చావు. ధనిక రాష్ట్రాన్ని సుమారు 5 కోట్ల రూపాయల అప్పులపాలు చేసిన నువ్వు మూడోసారి ముఖ్యమంత్రి అవుదామని కలలు కంటున్నావు అది సాధ్యం కాదు అని గుర్తుపెట్టుకో. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అన్నావు,దళిత బంధు పేరిట దళితులను మోసం చేస్తున్నావు,దళితులకు మూడు ఎకరాల భూమి అన్నావు ఎంతమందికి ఇచ్చావని నేను ప్రశ్నిస్తున్న నీ దగ్గర సమాధానం ఉందా కేసీఆర్,మీ పతనానికి రాష్ట్రం మొత్తం ఎదురుచూస్తుంది కొత్తగూడెం వేదికగా తిరుగుబాటు మొదలైందని హెచ్చరించారు.



# హ్యాట్రిక్ కొట్టడమే లక్ష్యం..

(మొదటిపేజీ తరువాయి..)

మన కుటుంబం చాలా పెద్ద కుటుంబం అని, ముఖ్యమంత్రి కేసీఅర్ అందించిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు అందరం కలిసి మన కుటుంబ పెద్ద అయిన కేసీఅర్ ని గెలిపించుకోవాలని సూచించారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ గారు అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కేసీఆర్ గారి నేతృత్వంలో తెలంగాణ దేశంలోనే రోల్‌మాడల్‌గా నిలిచిందని కొనియాడారు. మీకు అన్ని విధాలుగా పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం ను మీ ద్వారా స్థానిక ప్రజలకు అందించాలని సూచించారు. మునుపెన్నడూ లేని విధంగా మన ప్రభుత్వం ప్రతి గడపకు ఏదో ఒక రూపంలో లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుని వలె పని చేయాలని, మనం చేసిన, చేస్తున్న అభివృద్ధిని వారికి తెలియచెప్పాలని కోరారు.

గడచిన కాలంలో లక్షల మందికి వివిధ రకాలుగా లబ్ధి చేకూరేలా పని చేశామని, రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈసారి హ్యాట్రిక్ లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఖమ్మం చరిత్రలో నిలిచిపోయే విధంగా మురికి కూపంగా ఉన్న గోళ్ళపాడు ఛానల్ ను ఆధునీకరించి అభివృద్ధి చేసుకున్నామని, ఈ ఒక్క పనితో దాదాపు 11 డివిజన్లలలోని ప్రజలు మూరుగు, దోమలు, అనారోగ్యం నుండి విముక్తులను చేసి 10 పార్కులు ఎర్పాటు చేసి ఆహ్లాదాన్ని పంచామని గుర్తు చేశారు. ఆయా డివిజన్ల ప్రజలకు మాత్రమే కాకుండా నగరం మొత్తం మనం చేసిన మంచి పనులను విస్తృతంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రజలకు విరివిగా చేరవేయల్సిన బాధ్యత మనపై ఉందని, మనం చేసిన అభివృద్ధిని మనమే చాటి చెప్పాలని కోరారు. అవసరం అయితే డివిజన్ లలో మనం చేసిన అభివృద్ధిని వీడియో రూపంలో ప్రదర్శించి ప్రజలకు తెలియచెప్పాలని కోరారు ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు భోజనాలను మంత్రి పువ్వాడ స్వయంగా వడ్డించారు. అనంతరం వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు, ఎంపిలు నామా నాగేశ్వర రావు, వద్దిరాజు రవిచంద్ర, సుడా చైర్మన్ విజయ్, మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసీ చైర్ పర్సన్ దోరెపల్లి శ్వేత, బీఆర్ఎస్ టౌన్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, త్రీ టౌన్ ఇంఛార్జి కృష్ణ, వర్తక సంఘం అధ్యక్షుడు చిన్ని కృష్ణరావు, త్రీ టౌన్ డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి

**రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం**
**చింతకాని మండల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాం**
**వచ్చే ఎన్నికల్లో మధిర అసెంబ్లీ పై గులాబీ జెండా ఎగరవేస్తాం**
**చింతకాని మండలం నాగులవంచలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశం**
**పాల్గొన్న ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జ్ శేరి సుభాష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,ఎమ్మెల్సీ,సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం,బొమ్మెర రామూర్తి**





నన్నక కోటయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారి పాలనలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరుతున్నాయని ఎమ్మెల్సీ, జిల్లా ఇంచార్జ్ శేరి సుభాష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం పేర్కొన్నారు ఆదివారం నాడు చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో వంకాయలపాటి ఫంక్షన్ హాల్ నందు జడ్పీ చైర్మన్ బీఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇంచార్జ్ లింగాల కమల్ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన 13 గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ పార్టీదే అధికారం అని యావత్ దేశం మొత్తం కేసీఆర్ గారి నాయకత్వాన్ని కోరుకుంటుందన్నారు రాష్ట్రంలో కెసిఆర్ గారు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని తెలిపారుచింతకాని మండల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తాం అన్నారు. మండల వ్యాప్తంగా దళిత కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత %దీ=ా% ప్రభుత్వానిదే అన్నారు. రానున్న ఎన్నికల్లో మధిర అసెంబ్లీ పై కూడా గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమని స్పష్టం చేశారు. సమావేశం అనంతరం కార్యకర్తలకు స్వయంగా పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు భోజనాలు ఒడ్డించి వారితో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లా పెరిక సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకరణ

వనం నాగయ్య, కెరటం న్యూస్

మూడవ పట్టణం గాంధీచౌక్ లోని రాఘవ మహాల్ థియేటర్ ఉమెన్స్ కళాశాల వెనుక గల లక్ష్మీశ్రీనివాస ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పెరిక కుల ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర పెరిక సంఘం అధ్యక్షులు మద్దా లింగయ్య, బండి పుల్లయ్య ఎక్స్ ఎమ్మెల్యే, చుంచు ఉష్న్న గటిక విజయకుమార్, దొంగరి వెంకటేశ్వర్లు, సుంకరి ఆనంద్, భూసాని శ్రీనివాస్, వలిశెట్టి సత్యనారాయణ, అంకతి విజయ్ కుమార్, బంద్ శ్రీధర్ బాబు, కుంచాల శ్రీనివాస్, అల్లం కిషన్ లు పాల్గొని జిల్లా, మండల, యువజన, మహిళ నూతన కమిటీలను ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ కులంమంటే బలమని అలాంటి కులాన్ని మనం గౌరవించుకోవాలని ఈ ఆత్మీయ సమావేశంలో పెరిక కులస్తులంతా పాలుపంచుకోవడం అభినందనీయమన్నారు. మాజీ, తాజా కమిటీ సభ్యులందరూ కలిసికట్టుగా పనిచేసి పెరిక కుల సంఘం అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పెరిక కుల సంఘం పిల్లలను విద్యారంగంలో రాణించి ఆర్థికంగా, విద్యా పరంగా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా



ఎదగాలన్నారు. మనమంతా కమ్యూనిటీగా ఐక్యంగా ఉన్నప్పుడే మనకు గుర్తింపు లభిస్తుం దన్నారు. పెరిక కులస్తులలో కూడా పోలీస్ అధికారులు, డాక్టర్లు, ఎన్నారైలు, వ్యాపారస్తులు, ఇంజనీర్లుగా స్థిరపడ్డవారు ఉన్నారని గుర్తు చేశారు. మనకంటే తక్కువ జనాభా ఉన్నవారు రాజకీయంగా, ఆర్థికంగా ఎదుగుతున్నారు . కానీ మనం ఎందుకు ఎదలేకపోతున్నాం అన్నది మనమే ఆలోచించుకోవాలని అన్నారు . సమాజంలో మనం ఎదుగుతూ మిగతా కులాలను కలుపుకుంటూ పోతూ సన్నిహితంగా నడుచుకోవాలని సూచిం చారు. ఖమ్మం జిల్లా పెరిక సంక్షేమ సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా బందు సూర్యం, జిల్లాఅధ్యక్షులు గజవెల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చింతల లింగేశ్వర రావు, కోశాధికారి పత్తిపాక వెంకటేశ్వర్లు , యువజన కమిటీ అధ్యక్షులు దేవరగట్ల ఈశ్వర్ , ప్రధాన కార్యదర్శి గౌర్ల గురవయ్య , కోశాధికారి నిగిడాల కొండలరావు , ఉపాధ్యక్షులు నిగడాల శ్రీనివాసరావు , దుండె రాజు , జాయింట్ సెక్రెటరీ లు జుట్టు కొండ చైతన్య , అంకతి దామోదర్ , మహిళా కమిటీ అధ్యక్షులు చిత్తలూరు జయమ్మ , ప్రధాన కార్యదర్శి పత్తిపాక లత , ఆర్గనైజింగ్ కార్యదర్శి బెడద సరళ లు నియమించబడ్డారు .



# సీపీఐ ప్రజాపోరు యాత్ర పోస్టర్ విడుదల

నన్నక కోటయ్య, కెరటం న్యూస్

ప్రజా సమస్యల పరిష్కారానికై ఏప్రిల్ 14 నుంచి 21వరకు జరిగే సీపీఐ ప్రజా పోరు యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం నేరడ గ్రామం లో ప్రజా పోరు యాత్ర పోస్టర్ ను విడుదల చేశారు. ఈ నాయకులు మాట్లాడుతూ బీజేపీ హటావో - దేశ్ కి బచావో.. అనే నినాదం తో లౌకిక, ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణ -ధరల తగ్గింపు పరిష్కారం కోరుతూ ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య వంతం చేయనున్నట్లు వారు తెలిపారు.కార్పొరేట్లకు అనుకూలంగా పని చేస్తున్న బిజెపి పాలనను గద్దే దీంచేందుకు, ఎన్నికల హామీలు అమలు చేసి కేసీఆర్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.కేంద్రంలోని బిజెపి పాలన దేశానికి ప్రమాద కరంగా మారిందని, దీన్ని నియంత్రించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దే దీంచేందుకు ప్రతి పక్షాలు ఏకమై దేశాన్ని పరిరక్షించుకోవాలని వారు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమం లో సీపీఐ జిల్లా సమితి సభ్యులు దుసరి శ్రీరాములు మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి ,దుసరి గోపాల రావు నాయకులు పెరికె ప్రభాకర్, షేక్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

-తుంపాల కృష్ణమోహన్

ఖమ్మం టౌన్, కెరటం న్యూస్




వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ అదినాయకురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారి పిలుపుమేరకు తెలంగాణ సేవ్ 3 వ రోజు ప్రోగ్రామ్ గా ఇల్లందు రోడ్ లో ఖనపురం నందు బీఆర్ఎస్ ప్రభుత్య దిష్టి బొమ్మ దహనం కెసిఆర్ నిరుద్యోగుల పట్ల చూపుతున్న వివక్షా నోటిఫికేషన్ మరియు తదుపరి జరిగిన పేపర్ లీకేజీ దీనిలో భాగంగా పెద్ద తలకాయలు పాత్ర ఇవన్నీ బయటకు రావాలంటే సీబీఐ విచాణకు లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి 30 లక్షల మంది నిరుద్యోగులు కెసిఆర్ నిర్లక్ష్యం వలన రోడ్ మీద పడ్డారు తెలంగాణ వచ్చాక బతుకులు మారతాయి అని ఎంతగానో ఎదురుచూసిన బిడ్డల బతుకులు ఈ రోజు కెసిఆర్ కుటుంబం వలన ఘోషిస్తున్నాయి ఇలాగే కొనసాగితే వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ కి నిరుద్యోగులు, విద్యార్ధులు తగిన బుద్ది చెప్తారు అని ఈ సందర్భంగా ఖమ్మం అసెంబ్లీ ఇంఛార్జి తుంపాల కృష్ణమోహన్ మాట్లాడారు ఈ కార్యక్రమం లో మర్రి శ్రీనివాస్, పత్తిపాటి అప్పారావు, రావుల గంగరాజు, కందిమల్ల హరీష్, సగుర్తి సుధాకర్, గడ్డం కృష్ణ, జానకి రాముల, అరుణ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు

# చిన్నారి వైద్యానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే సండ్ర

వనం నాగయ్య, కెరటం న్యూస్

వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ ఓ సీ స్కీములో రు. 7 లక్షల రూపాయలకు మంజూరు చేయించి చిన్నారికి అందజేసిన సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య అండగా నిలిచారు. తల్లాడ మండలం, నారాయణపురం గ్రామంలో నాయిబ్రాహ్మణ నిరుపేద కుటుంబానికి చెందిన బేబీ అద్య 5 సంవత్సరాల నుండి చెవుల వినికిడి సమస్యతో బాధపడుతూ వైద్యానికి ఆదుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారిని సంప్రదించగా తక్షణమే స్పందించి హాస్పటల్ వైద్యులతో మాట్లాడి వైద్య ఖర్చుల ఎస్టిమేషన్ ను తీసుకొని స్వయంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గారు హైదరాబాద్ నందు ముఖ్యమంత్రి సహాయనిధి కార్యాలయంకు తీసుకువెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎల్ ఒ సీ



స్కీమ్ లో వైద్యానికి పూర్తి మొత్తంగా 7 లక్షల మంజూరు చేయించి స్వయంగా వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిన్నారికి మంజూరు పత్రాన్ని అందజేసి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సిఎం సహాయ నిధి పేద ప్రజలకు వరం లాటిందని అన్నారు. ప్రత్యేక చొరవతో 7 లక్షల రూపాయలు ఎల్ఓసిని మంజూరు చేయించిన ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకి చిన్నారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఇక్కడ ఎవరి పప్పులు ఉడకవు, ఆటలు సాగవు

**ఎంపీ రవిచంద్ర**

**ఖమ్మం జిల్లాలో ఎంపీ రవిచంద్ర విస్తృత పర్యటన**

**ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా కు పెద్ద ఎత్తున నిధులిచ్చి గొప్పగా అభివృద్ధి చేశారు:ఎంపీ రవిచంద్ర**

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ కు కంచుకోటగా మారింది: ఎంపీ రవిచంద్ర**

**బీఆర్ఎస్ 10కి 10 అసెంబ్లీ సీట్లను అఖండ మెజారిటీతో గెల్చుకోవడం, కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం తథ్యం:ఎంపీ రవిచంద్ర**

వనం నాగయ్య, కెరటం న్యూస్

ఆదివారం ఖమ్మం నగరంలోని 48వ డివిజన్, నాగులవంచ, నేలకొండపల్లిలలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలకు అతిథిగా హాజరైన ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులివ్వడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా గొప్పగా అభివృద్ధి చెందిందని చెప్పారు.దీంతో ఈ జిల్లా బీఆర్ఎస్ కు కంచుకోటగా మారిందని, ఇక్కడ ఉన్న 10కి 10 అసెంబ్లీ సీట్లను బీఆర్ఎస్ అఖండ మెజారిటీతో



గెల్చుకోవడం, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం హ్యాట్రిక్ కొట్టడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు.ఈ జిల్లాలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, గులాబీ శ్రేణులు ఐకమత్యంతో ముందుకు సాగుతున్నారని,ఇక్కడి ప్రజలు తెలివైన వాళ్లని, రాజకీయ చైతన్యం గలవారని,వేరే వాళ్ల పప్పులు ఉడకవని,ఆటలు సాగవని రవిచంద్ర స్పష్టం చేశారు.మాజీ ఎంపీ పొంగులేటి,మాజీ మంత్రి జూపల్లిలను ముఖ్యమంత్రి కేసీఆర్, బీఆర్ఎస్ గొప్పగా ఆదరిస్తే,అన్ని విధాలా బాగుపడి ఇప్పుడు పార్టీకి ద్రోహం తలపెట్టడం తీవ్ర విచారకరమన్నారు.ఆ ఇద్దరి వెంట వెంట ప్రజలు లేరని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంపూర్ణ మద్దతు కేసీఆర్, బీఆర్ఎస్ లకు ఉందని రవిచంద్ర వివరించారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం సమ్మేళనంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు,మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం నాగులవంచలో జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఖమ్మం జిల్లా ఇంఛార్జి,ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బొమ్మెర రాంమూర్తి, పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లిలో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో లోకసభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామా నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు.ఈ సమ్మేళనాలకు

గులాబీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా “జై తెలంగాణ జైజై తెలంగాణ”,జై భారత్ జైజై భారత్”, “జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్”,”వర్ధిల్లాలి వర్ధిల్లాలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి వర్ధిల్లాలి”,”జిందాబాద్ జిందాబాద్ కేటీఆర్ జిందాబాద్ జిందాబాద్”అనే నినాదాలు మిన్నంటాయి.

# ఉద్యోగుల ఖాతాలో ఇంకా జమ కాని మార్చి నెల వేతనాలు

**గత ఆర్థిక సంవత్సరపు పెండింగ్ బిల్లులు కూడా జమ కాని వైనంలి టియస్ యుటియఫ్**

ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

నూతన ఆర్థిక సంవత్సరం మొదలై వారం గడిచినప్పటికీ ఉద్యోగుల మార్చి నెల వేతనం ఇంకా జమ కాలేదని, గత ఆర్థిక సంవత్సరపు అన్నిరకాల చెల్లింపులు పెండింగ్లో ఉండటం సరికాదని రెగ్యులర్ వేతనం, పెండింగ్ బిల్లులన్నీ తక్షణమే చెల్లించాలని టియస్ యుటియఫ్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. నెలవారి ఒకటో తేదీన చెల్లించాల్సిన వేతనాలు వారం దాటినప్పటికీ ఇంకా జమ కాని స్థితిలో ,నెలవారీ చెల్లింపులు సంబంధిత వడ్డీలు చెల్లించాల్సి రావడంతో తీవ్ర రుణ భారంలో ఉద్యోగులు కూరుకుపోతున్నారని, దీర్ఘకాలంగా జమ కాకుండా పెండింగ్లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్, మెడికల్ రీయంబర్స్మెంట్స్, సంపాదిత సెలవు తదితర బిల్లులు ఇంకనూ చెల్లించకపోవడం సరికాదన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.



# రహదారుల వెంట దుకాణాలు తొలగింపు

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

ప్రధాన రహదారులు వెంట రహదారుల స్థలాల్లో ఏర్పాటు చేసిన దుకాణాలు,షెడ్లను పోలీస్,రెవెన్యూ,జాతీయ రహదారుల సంస్థ అధికారులు, పంచాయితీరాజ్ అధికారులు ఆదివారం తొలగించారు. ఖమ్మం-సూర్యాపేట ప్రధాన రహదారి మార్గంలో జలగంనగర్, పెద్దతండా,వరంగల్ క్రాస్ రోడ్,కోదాడ క్రాస్ రోడ్ నుంచి మద్దులపల్లి వరకు ఉన్న దుకాణాలు,షెడ్లను తొలగించారు.కోదాడ-



ఖమ్మం-కురవి జాతీయ రహదారి మార్గంలో వరంగల్ క్రాస్ రోడ్ నుంచి ఏదులాపురం వరకు రహదారి స్థలాల్లో ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించారు.రహదారుల వెంట,రహదారుల స్థలాల్లో ఏర్పాటు చేసిన దుకాణాలు,షెడ్ల వల్ల రోడ్డు ప్రమాదాలు జరగడానికి ఎక్కువ అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.రహదారి స్థలాల్లో ఏర్పాటు చేసిన షెడ్లను తొలగించాలని గతంలోనే నోటీసులు అందజేశామని జాతీయ రహదారుల శాఖ అధికారులు వివరించారు.కార్యక్రమంలో రూరల్ ఏసీపీ బస్వారెడ్డి,సీఐ రాజిరెడ్డి,ఎస్ఐ వెంకటకృష్ణ జాతీయ రహదారుల శాఖ అధికారులు,రెవెన్యూ అధికారులు,పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

**దుకాణాలు తొలగించడం హేయమైన చర్య-సిపిఎం సీనియర్ నాయకులు సిద్ధినేని కోటయ్య...**

చిరు వ్యాపారులు రోడ్ల వెంట దుకాణాలు పెట్టుకొని జీవనం సాగిస్తుంటే ఎటువంటి సమాచారం లేకుండా దుకాణాలు తొలగించడం హేయమైన చర్యని సిపిఎం సీనియర్ నాయకులు సిద్ధినేని కోటయ్య అన్నారు.ఎటువంటి అనుమతులు లేకుండా రోడ్లపై నిర్మించిన బడా బాబుల బిల్డింగులు మాత్రం ఉంచుతారని పేదల దుకాణాలు మాత్రం తొలగిస్తారని అధికారులతో వాగ్వివాదానికి దిగారు.

# బాధితులకు 20 వేల రూపాయల ఆర్థిక సహాయం

కెరటం న్యూస్ ఏప్రిల్ 8 దుమ్ముగూడెం :

దుమ్ముగూడెం మండలం డీ కొత్తగూడెంలో గత 5 రోజుల క్రితం షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంబంధించి సర్వం కోల్పోయిన నాలుగు కుటుంబాల బాధితులకు కొరస వెంకటేశ్వరావు (కె.వి సివిల్ ) ఏటి ఏ , ఆదివాసి సంక్షేమ పరిషత్ ల ఆధ్వర్యంలో ఆదివారం 20వేల



రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈ మేరకు అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు సర్వం కోల్పోయి దీనస్థితిలో ఉన్న బాధితులతో వారు మాట్లాడారు బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని తెలుపుతూ వారిలో మనోధైర్యం నింపారు పరామర్శించి ఆర్థికంగా తమ వంతు సాయం చేయడం జరిగినది ఆ సందర్భంగా ఏటిఎ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయ బాబు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయం కామరాజు లు మాట్లాడుతూ అగ్ని ప్రమాదం వలన ఆస్తి నష్టం కలిగిన బాధితులకి ప్రతి ఒక్కరూ మానవత్వంతో చిరు సాయం అందించాలని అన్నారు ప్రభుత్వం తక్షణమే వారికి డబల్ బెడ్ రూమ్ ఇల్లులు కేటాయించాలని కోరారు ఫైర్ స్టేషన్ భద్రాచలం నియోజకవర్గం ఏజెన్సీ మండలా లో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షులు సోంది మల్లు దొర ఆదివాసి నాయకులు కారం ఏసుబాబు దుర్గారావు కొరస చంద్రయ్య శ్రీను ఏటి ఏ రాష్ట్ర నాయకులు కొమరం నాగయ్య సాయం హనుమంతరావు పూనం రమేష్ అపక శంకర్ ఎస్ సత్యనారాయణ కలం సత్యనారాయణ వాసం ఆదినారాయణ నడికుడి ఎంపిటిసి సోడి తిరుపతిరావు సర్పంచ్ తెల్లం రామకృష్ణ గ్రామస్తులు పాల్గొన్నారు

# కార్యకర్తలే బీఆర్ఎస్ బలగం.. బలం

**కేంద్రం వివక్ష**

**పన్నుల రూపంలో దండుకుంటున్న కేంద్రం..**

**హైదరాబాద్ తో పోటీపడుతున్న ఖమ్మం**

**ఖమ్మం త్రీ టౌన్ ఆత్మీయ సమావేశంలో నామ నాగేశ్వరరావు**





**ఖమ్మం బ్యూరో, కెరటం**

కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీ కి బలం.. బలగమని, వారే పార్టీకి బ్రహ్మాండమైన పునాదులని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన ఖమ్మం త్రీ టౌన్ ఆత్మీయ సమావేశంలో నామ మాట్లాడారు. పార్టీ అభ్యర్థుల గెలుపు కార్యకర్తల భుజస్కందాలపైనే ఉందన్నారు. దేశంలోనే అన్ని అంశాల్లోనూ తెలంగాణా నెంబర్ వన్ అభివృద్ధిని సాధించిందని కేంద్రమే స్వయంగా చెబుతుందని, కానీ రావాల్సిన నిధులు,ప్రాజెక్టులు మాత్రం ఇవ్వడం లేదని అన్నారు. వెనుకబడిన జిల్లాల కు రావాల్సిన నిధులు గురించి పార్లమెంటులో ప్రశ్నించానని, మూడేళ్ళుగా దాదాపు రూ.1350 కోట్లు తెలంగాణాకు కేంద్రం ఎగవేసిందని అన్నారు. జాతీయ రోడ్లు నిర్మాణంలో కూడా ప్రజలపై భారాలు మోపుతున్నారని అన్నారు. టోల్ టాక్స్ రూపంలో దోపిడీ చేస్తున్నారని అన్నారు. రాష్ట్రాల నుంచి పన్నులు వసూలు చేస్తున్న కేంద్రం తిరిగి చెల్లించేటప్పుడు వివక్షత చూపిస్తున్నారని గణాంకాలతో వివరించారు. ప్రధాని హైదరాబాద్ వచ్చి ఖమ్మం - దేవరపల్లి జాతీయ రోడ్డుకు శంకుస్థాపన చేశారని, తనకు పంపిన ఆహ్వానం లో తన పేరు కూడా లేదని నామ మండిపడ్డారు. గోళ్లపాడు ఛానల్ గోస అందరికీ తెలిసిందే నని, గతంలో ఎలా ఉండేది... ఇప్పుడెలా ఉందో తెలసన్నారు. అందమైన పార్కులతో ఆహ్లాదకరంగా ఉందన్నారు . ఖమ్మం నగరం ఎంతో అభివృద్ధి ని సాదించిందన్నారు. మిరుమిట్లు గొలిపే ఖమ్మం నగరం హైదరాబాద్ తో పోటీ పడుతుందన్నారు. ఇంకా ఈ సమావేశంలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సూడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, టీఏసీ సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, ఏఎంసీ చైర్మన్ డోరేపల్లి శ్వేత, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు తో పాటు నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్, భార్గవ్ పాల్గొన్నారు.

# తెలంగాణపై కేంద్రం కక్ష



**అన్నింటా వివక్షేనా?**

**నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా అడ్డంకులు**

**వెనుకబడిన జిల్లాకు రూ.1350 కోట్లు ఎగవేత**

**సింగరేణి పై కుట్ర**

**సింగరేణి తెలంగాణా గుండెకాయ**

**సింగరేణిని ప్రాణాలు పణంగా పెట్టి కాపాడుకుంటాం**

**విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు**

**కేంద్రంపై మండిపాటు**

**ఖమ్మం బ్యూరో కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధి చూసి ఓర్వలేక కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ లోక్ సభాపక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామ నాగేశ్వర రావు పేర్కొన్నారు .పాల్వంచలోని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వ పని తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ప్రతి విషయంలోనూ కేంద్రం తెలంగాణా పట్ల వివక్షత ప్రదర్శిస్తోందని అన్నారు .విభజన హామీలను అమలు చేయడం లేదని, రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు ఇవ్వకుండా కేంద్రం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. పార్లమెంట్ లోపల ఒక విధంగా బయట మరో విధంగా మాట్లాడుతున్నారని అన్నారు. తెలంగాణా ప్రజలంతా సర్వం గమనిస్తూనే ఉన్నారని, రాబోయే కాలంలో ఆ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.తెలంగాణకు కేంద్రం సహకరించకపోవడంతో సీఎం కేసీఆర్ రాష్ట్రానికి సంబంధించిన నిధులను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నారని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల నుంచి టాక్స్ రూపంలో పెద్ద ఎత్తున వసూలు చేసి తిరిగి ఇచ్చేటప్పుడు చేతులు రావడం లేదని అన్నారు.దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి పన్నుల రూపంలో 122 లక్షల కోట్లు వసూలు చేసిన కేంద్రం తిరిగి తెలంగాణాకు ఎంత ఇచ్చారని పార్లమెంట్లో అడిగితే వారి నుంచి సమాధానం లేదని అన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన జిల్లాలకు సంబంధించి మూడేళ్ళు గా రూ.450 కోట్లు చొప్పున రూ.1350 కోట్ల రూపాయలను కేంద్రం తెలంగాణకు చెల్లించకుండా ఎగవేసిందని తెలిపారు. కాలేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన తర్వాత రాష్ట్రం సస్యశ్యామలమైందన్నారు. అలాగే సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుందని తెలిపారు .రోడ్లను డీవోటీ పద్ధతిలో నిర్మిస్తూ ప్రజలపై భారం మోపుతున్నారని ధ్వజమెత్తారు. టోల్ టాక్స్ రూపంలో ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయడం వల్ల ప్రజలపై భారం పడుతుందని చెప్పారు. హైదరాబాద్ కు ప్రధానమంత్రి వచ్చి ఖమ్మం - దేవరపల్లి రోడ్డుకు శంకుస్థాపన చేశారని , తనకు పంపిన ఆహ్వానం లో తన పేరు కూడా లేదన్నారు. లోక్సభలో రోడ్లు గురించి పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగిందని ,పలుమార్లు లేఖలు కూడా రాయడం జరిగిందన్నారు. ఇంకా చాలా రోడ్లు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.

**సింగరేణిపై కుట్ర**

లాభాల్లో నడుస్తున్న సింగరేణిని కావాలనే ప్రైవేటు కంపెనీలకు అప్పజెప్పడానికి కేంద్రం కుట్ర పన్నిందని నామ నాగేశ్వరరావు మండిపడ్డారు. తెలంగాణా కు గుండెకాయ లాంటి సింగరేణి ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ పరం కానివ్వమని,అవసరమైతే ప్రాణాలు పణంగానైనా పెట్టి కాపాడుకుంటామన్నారు .కేంద్రం కుట్రలను తిప్పి కొడతామని నామ స్పష్టం చేశారు.

పోరాటాల ద్వారా అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. నష్టాల్లో ఉన్న గనులను సింగరేణి కి అప్పగించాలని కోరుతున్నా కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. పార్లమెంటులో మెజారిటీ ఉంది కదా అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, పదవులు ,అధికారం ,చివరికి మనం కూడా శాశ్వతం కాదని తెలిపారు. మంచిగా నడుస్తున్నటువంటి వైజాగ్ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటు పరం చేయాలని కుట్ర పన్నారని బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని నామ తెలిపారు .విలేకరుల సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపల్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి ప్రత్యేక పూజలో పాల్గొన్న పొంగులేటి

**పొంగులేటి కి హారతిచ్చి పూలు చల్లిన మహిళలు**

**గురువమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎంపీ పొంగులేటి**

**పొంగులేటిని శాలువతో సన్మానించిన ఆలయ చైర్మన్ పుట్ట నాగేశ్వరావు**

**కారేపల్లి, ఏప్రిల్ 09 (కెరటం న్యూస్):**

కారేపల్లి మండల పరిధిలోని పేరేపల్లి గ్రామంలో గల గురువమ్మ తల్లి ని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. పేరేపల్లి గ్రామంలో ఈనెల ఆరోవ తారీకు నుండి అమ్మవారి జాతర ప్రారంభమై 11వ తారీకు మంగళవారం వేడుకలు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజల అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ను గురవమ్మ తల్లి ఆలయ చైర్మన్ పుట్ట నాగేశ్వరావు శాలువాతో సన్మానించారు.



గురవమ్మ తల్లి జాతరకు విచ్చేసిన పొంగులేటి ను మహిళలు హారతి ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో యువకులు, సానుభూతిపరులు, అభిమానులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ బాణసంచా కాలుస్తూ జై పొంగులేటి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గురువమ్మ తల్లి ను దర్శించేందుకు విచ్చేసిన పొంగులేటి వెంట కోరం కనకయ్య, బొర్ర రాజశేఖర్, విజయబాయి, మేకల మల్లిబాబు యాదవ్, మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్, ఇమ్మడి తిరుపతిరావు, మండేపూడి సత్యనారాయణ, మల్లెల నాగేశ్వరరావు,శ్రీను నాయక్, మాన్ సింగ్, ఎండీ అనీఫ్, సైదులు, మజీద్ పాషా, కిరణ్మై, వెంకట్యా, భద్రు నాయక్, హేమ్లు, మల్లేష్,యువకులు, పొంగులేటి అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

